నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339

WANTED REPORTERS

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All

PLOT FOR SALE



★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్

- సొంతింటి కల నెరవేర్చుతాం
- ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- కలెక్టరేట్‌లో పాత్రికేయులతో సమావేశం

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 30: జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. నస్పూర్‌లోని మంచిర్యాల కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేత, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్యతో కలిసి శనివారం ఆయన పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రూ. కోటితో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు స్థల పరిశీలనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హత గల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వ ఆమోదం మేరకు ముందుకెళ్తున్నట్లు చెప్పారు. సొసైటీల పేరుతో ఖమ్మం, వరంగల్, హుజురాబాద్‌లో ఇచ్చిన విధంగా ఇక్కడ కూడా ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పంపిణీ చేస్తామన్నారు. మండల స్థాయి విలేకరులు ఆయా మండలాల తహసీల్దార్ల సమన్వయంతో స్థల ప్రతిపాదనలు చేసి కలెక్టర్‌కు పంపాలని, వీటిని సీసీఎల్‌ఏకు పంపించి అక్కడి నుంచి అధికారికంగా ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిత్యం వార్తలతో సతమతమయ్యే జర్నలిస్టుల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆయా మండలాల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు, సమస్యల వివరాలు సేకరించి ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత గల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి సంపత్‌కుమార్, ఇతర అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# సాంకేతిక వైద్యం

- పల్లె సేవలపై ప్రత్యేక దృష్టి
- జిల్లాలో 748 మంది ఆశ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు
- ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఆరోగ్య వివరాలు నమోదు
- తక్షణ సేవలు అందించేందుకు దోహదం

కుమ్రం భీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): పల్లె ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నది. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ అందుతున్న వైద్యసేవలపై నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. అలాగే గ్రామాల్లో వివిధ వ్యాధులతో బాధపడుతున్నవారిని గుర్తించి వీలైనంత త్వరగా వైద్య సేవలను అందించే దిశగా ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తోంది. దీనికోసం జిల్లాలోని ఆశ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆశ కార్యకర్తలకు గతంలోనే స్మార్ట్‌ఫోన్లు ఇచ్చినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో వాడకంలోకి రాలేదు. ఇక నుంచి పూర్తిస్థాయిలో వాటిని విని యోగంలోనికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. స్మార్ట్‌ఫోన్ల ఆధారంగా వ్యాధిగ్రస్తుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు వారికి అందిస్తున్న వైద్యసేవల విరాలను కూడా నమోదు చేయనున్నారు.

### 748 మంది ఆశ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్ల అందజేత..

జిల్లాలోని 748 ఆశ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లను అందించింది. గ్రామాల్లో బీపీ, షుగర్, కేన్సర్, టీబీతో టు ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయనున్నారు. ఈ రోగులకు వారి పరిస్థితిని బట్టి అందిస్తున్న వైద్యం వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. రోగికి సంబంధించిన ప్రతి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా క్రమం తప్పకుండా వైద్యం అందించే వీలు కలుగుతుంది.



ప్రభుత్వం అందించిన స్మార్ట్ ఫోన్‌లతో ఆశ కార్యకర్తలు (ఫైల్)

### పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది..

ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. జిల్లాలోని 20 పీహెచ్‌సీల పరిధిలో వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటోంది. అలాగే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రజలకు ఉపయోపడేలా తీర్చిదిద్ధింది. జిల్లాల కేంద్రంలో వ్యాధుల నిర్ధారణకు ప్రత్యేకంగా డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వ్యాధిని నిర్ధారించి సేవలు అందిస్తోంది.

### సత్వర సేవలు అందించే వీలు

ఆశ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు అందించడం ద్వారా రోగుల సమాచారం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు అవుతోంది. దీంతో వైద్యాధికారులు వెంటనే పరిశీలించి రోగికి కావాల్సిన వైద్యం అందించే వీలు కలుగుతుంది. ఇవేగాకుండా గ్రామాల్లో గర్భిణులు, బాలింతలకు సంబంధించిన సమాచారం కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తుంది. దీని ద్వారా వారికి కావాల్సిన వైద్య సహాయాన్ని వెంటనే అందించే వీలు కలుగుతుంది. గర్భిణులను డెలివరీ సమయాల్లో దవాఖానకు సకాలంలో తరలించే అవకాశం ఉంటుంది. ఆశ కార్యకర్తలకు అందించిన స్మార్ట్‌ఫోన్ల ద్వారా పల్లెల్లో వైద్యసేవలు మరింత విస్తృతం కానున్నాయి.

# రక్తదాత స్ఫూర్తి ప్రదాత

- ప్రజల్లో అవగాహన పెంచుతున్న స్వచ్ఛంద సంస్థలు
- నేడు జాతీయ రక్తదాతల దినోత్సవం

మంచిర్యాల ఏసీసీ, సెప్టెంబర్ 30 : రక్తం లభ్యత అనేది రోజురోజుకూ పెను భూతంల మారుతున్న సామాజిక సమస్యగా పరిణమిస్తున్నది. రోడ్డు ప్రమాదాలు, కేన్సర్, తలసేమియా, సికిల్‌సెల్ చికిత్స, ప్రసవ సమయంలో గర్భిణులకు ఇలా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం మరింత ఎక్కువ ఉంటుంది. దశాబ్దకాలంగా రక్తదానంపై అవగాహన పెరిగినప్పటికీ రక్త నిల్వలు సరిపడా ఉండడం లేదు. ఆరోగ్యకరమైన ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసి రక్తదాతగా మారడమే దీనికి పూర్తి పరిష్కారం. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పలువురికి స్ఫూర్తినిస్తున్నారు కొందరు పట్టణ వాసులు. అక్టోబర్ 1 న జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా 'నమస్తే' ప్రత్యేక కథనం..

సాంకేతికత ఎంత పెరిగిన ఒకరి నుంచి మరొకరికి రక్తం అందించడం తప్ప రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమనేది నిజం. కానీ రక్తదానంపై ఇంకా ప్రజల్లో పలు సందేహాలున్నాయి. అయితే అవన్నీ అపోహలు మాత్రమేనని, కనీసం 18 నుంచి 65 ఏండ్ల మధ్య వయస్సు గల 50 కేజీల కన్నా ఎక్కువ బరువున్న ప్రతీ ఆరోగ్యకరమైన వ్యక్తి నిస్సందేహంగా రక్తదానం చేయవచ్చని, రక్తదానం వలన మరింత ఆరోగ్యంగా మారడమే కాకుండా పలు వ్యాధులు ఎదుర్కొనే రోగనిరోధక శక్తి శరీరంలో పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

### సోషల్‌తో మేలు

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నిత్యం పట్టణానికి వందల యూనిట్ల రక్తం అవసరం. సోషల్‌మీడియా ప్రభావం పెరిగాక స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చే దాతల సంఖ్య కూడా పెరిగింది. రక్తం అవసరముందని బ్లడ్ డొనేషన్ గ్రూప్స్, సోషల్ మీడియా యాప్స్ ద్వారా తెలియపరిస్తే వాటిని అనుసరించి నిమిషాల్లో అవసరమున్న చోటకే వచ్చి దాతలు రక్తదానం చేస్తున్నారు. దీని వలన స్వచ్ఛంద రక్తదాతల ఆవశ్యకత ప్రజల్లోనూ పెరిగింది.

### రెడ్ క్రాస్ సేవలు..

అత్యవసర సమయంలో రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించి ఎంతో మందికి పునర్జన్మనిస్తూ ప్రాణాలను కాపాడుతుంది మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రం. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసినటు వంటి ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ 2008 లో సేవలను ప్రారంభించారు. ఇప్పటివరకు 79,764 శిబిరాలు నిర్వహించి 93,716 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సేకరించిన రక్తాన్ని సర్కారు దవాఖానలోని గర్భిణులు, తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులు, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన బాధితులు, అత్యవసరమున్న ఇతరులకు ఉచితంగా రక్తాన్ని అందిస్తున్నారు.



### 20 సార్లు రక్తదానం చేశాను..

నేను ఇప్పటి వరకు 20 సార్లు రక్తదానం చేసిన. వ్యక్తిగతంగా కంటే ఇంతకన్న గొప్ప పని ఇంకేం ఉండదు. మారుమూల గ్రామాల నుంచి చికిత్స కోసం వస్తున్న గర్భిణులు అత్యవసర పరిస్థితు ల్లో రక్తం ఎక్కడ తీసుకోవాలో వారికి తెలియదు. ఈ మధ్య ఎవరికీ రక్తం అవసరమున్న సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో సమాచా రం అందిస్తున్నారు. అందుబాటులో ఉంటే స్వచ్ఛందంగా వెళ్ళి రక్తదానం చేస్తున్నాను.

గుర్రపు శ్రావణ్, మంచిర్యాల

# నవోదయ విద్యాలయం ఫలితాలు విడుదల

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 30: పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశానికి రెండో విడత ఫలితాలు విడుదలైనట్లు నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ చక్రపాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో సీట్ల భర్తీకి 29 ఏప్రిల్ 2023న ప్రవేశ పరీక్ష నిర్వహించారు. మొత్తం 80 సీట్ల భర్తీకై మొదట 78 సీట్ల ఫలితాలు ప్రకటించగా వారిలో 67 మంది ప్రవేశం పొందారు. మిగిలిన 13 ఖాళీల్లో నవోదయ విద్యాలయం సమితి 10 సీట్ల భర్తీ విడుదల చేసిందని పేర్కొన్నారు. మిగిలిన మూడు సీట్ల భర్తీకి బ్లాక్‌లు తేడా ఉండడంతో నవోదయ విద్యాలయం సమితి ప్రాంతీయ కార్యాలయానికి పునః పరిశీలనకు పంపించినట్లు తెలిపారు. రెండో విడుతలో ప్రవేశం పొందిన ఓపెన్ షెడ్యూల్డ్ కోటాలో జీ3407636, జీ3412286, ఓపెన్ డిజాబుల్ కోటాలో జే3408277, బీ3408973, రూరల్ ఓపెన్ సీట్స్ ఐ3409104, ఎం3409249, ఐ3412642, రూరల్ బ్యాక్‌వార్డ్ క్లాస్ కోటాలో ఎన్3410216, రూరల్ ఎస్టీ కోటాలో ఐ3408248, ఐ3412980 విద్యార్థులు ప్రవేశం పొందారని పేర్కొన్నారు.